

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

02 నవంబర్ 2025 పేజీలు : 08


## పింఛన్ల పంపిణీలో..

# దేశంలోనే ఏపీనే టాప్

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



*నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :*

ప్రతి నెలా పండగలా పింఛన్ల పంపిణీ చేయడంలో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరులో పింఛన్ల పంపిణీ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పంచాయతీలో 375 మందికి నెలకు రూ.15.87 లక్షలు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఏడాదికి రూ.1.90 కోట్లు అందిస్తు న్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా రూ.2700 కోట్లు, ఏడాదికి 32 వేల కోట్లు పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెడుతున్న తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. ఆ రాష్ట్రంలో పింఛన్ రూ.2016 మాత్రమే పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర రూ.వెయ్యి వంతున అందజేస్తూ ఏడాదికి రూ.3841 కోట్లు మాత్రమే ఖర్చుపెడుతోందన్నారు. తమిళనాడులో రూ.1000, గుజరాత్‌లో రూ.750 చొప్పున పింఛన్ అందిస్తున్నారు. గుజరాత్ పింఛన్ల బడ్జెట్ రూ.1352 కోట్లు మాత్రమే గుజరాత్‌తో పోలిస్తే ఏపీలో ఏడాదికి రూ.31వేల కోట్లు అధికంగా పింఛన్ ఇస్తున్నామన్నారు. కర్ణాటకలో పింఛన్ రూ.600, ఏడాది బడ్జెట్ రూ.3780 కోట్లు, బీహార్‌లో నెలకు రూ.400 చొప్పున పింఛన్ ఇస్తుండగా, ఏడాదికి రూ.4365 కోట్లు ఖర్చు ఏపీలో -మిగతా 2లో

## పెరమన బాధితుల కన్నీరు తుడిచిన

# మంత్రి నారాయణ

*నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :*



సంఘం మండలం పెరమన జాతీయ రహదారిపై గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరులోని గుర్రాల మడుగు సంఘానికి చెందిన శేషం షరమ్మ, శేషం బాల వెంగయ్యలు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ నేతలు వెళ్లి వారిని పరామర్శించారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి.. మృతుల కుటుంబాలకు మంత్రి నారాయణ 5 లక్షల ఆర్థిక సాయం అందించారు.. ఈ నేపథ్యంలో శనివారం మృతుల కుటుంబాలను మంత్రి నారాయణ పరామర్శించి, వారి కన్నీరు తుడిచారు. అధైర్య పడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి ఇంకా ఏమైనా లబ్ది చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కారును ఇసుక టిప్పర్ ఢీ కొట్టిన ఘటనలో గుర్రాల మడుగుకి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ద్వారా తుఫాన్ సైక్లోన్ ఫైటర్ అవార్డును అందుకున్న

### కావలి మున్సిపల్ కమిషనర్

# శ్రావణ్ కుమార్



02 పేజీలో

## ప్రభుత్వ సంక్షేమ పథకాలతో

# పేదలకు మేలు



8లో..

# సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

- సచివాలయ సిబ్బంది నెలలో ఒక రోజు ప్రజా సమస్యల పరిష్కారానికి కేటాయించండి
- అధికారులు, నాయకుల మధ్య సమన్వయం అవసరం
- తుఫాను సహాయక చర్యలలో టీడీపీ నాయకలు పోటీలు పడి సహాయక చర్యలలో పాల్గొన్నారు
- ఎన్నికలకు ముందు చేసిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నాం
- కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల్లో 473 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 5 కోట్ల 53 లక్షలు అందించాం
- నెలలో ఒక రోజు నాయకులు, సచివాలయ సిబ్బంది కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలి
- పెన్నా కరకట్టల మరమత్తులకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



*నెల్లూరు, మేజర్‌న్యూస్ :*

రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు లాంటి అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పరిధిలోని బండారు మాన్యం ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. సచివాలయ సిబ్బంది, నాయకులతో కలిసి ఆమె ఇల్లిల్లు తిరిగి పెన్షన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె యోగ క్షేమాలు విచారిస్తూ స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ అమలు చేశామన్నారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా నిరాటంకంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారనన్నారు. 1వ తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే అవ్వా, తాతలకు పెన్షన్ అందిస్తూ.. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పాలనకు సరికొత్త భాష్యం చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో రాష్టంలో సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల్లో 473 మంది అనారోగ్య పీడితులకు 5 కోట్ల 53 లక్షలు సీఎం ఆర్ఎఫ్ ద్వారా అందించి ఆదుకున్నామన్నారు. మొంథా తుఫాను సందర్భంగా అధికారులను అప్రమత్తం చేసి -మిగతా 2లో

# బుచ్చిరెడ్డిపాళెం మార్కెట్ త్వలోనే ప్రారంభిస్తాం

- పీ4 విధానంలో మార్కెట్ నిర్మాణానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు
- గ్రేడ్ 2 హెూదా పొందిన బుచ్చి పట్టణానికి నూతన మార్కెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది
- బుచ్చి మార్కెట్ తరహాలోనే దాతల సహకారంతో పి4 విధానంలో కోవూరులో మార్కెట్ నిర్మాణం చేపడతాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో పి4 విధానం ద్వారా మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు వచ్చిన తేజూ డెవలపర్స్ సంస్థ ఎండి శ్రీనివాసులు రెడ్డిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. బుచ్చి పట్టణంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కాంప్లెక్స్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణల చేతుల మీదుగా త్వరలోనే నూతన మార్కెట్ ప్రారంభోత్సవం చేస్తారన్నారు. గతంలో 24 షాపులు వున్న మార్కెట్ కాంప్లెక్స్ లో ఇప్పుడు కొత్తగా 61 షాపులు నిర్మించడంతో మున్సిపాలిటీకి ఆదాయం పెరగడంతో పాటు 40 మందికి ఉపాధి దొరికిందన్నారు. గ్రేడ్ 2 హెూదా పొందిన బుచ్చి పట్టణానికి నూతన మార్కెట్ కాంప్లెక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. బుచ్చిరెడ్డిపాళెం తరహాలోనే కోవూరులో కూడా పి4 విధానం ద్వారా నూతన మార్కెట్ నిర్మాణం చేపడతానన్నారు. కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, తేజూ డెవలపర్స్ సంస్థ ఎండి శ్రీనివాసులు రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాస రావు, పార్టీ సమన్వయ కర్త కోడూరు కమలాకర్ రెడ్డి పట్టణ టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటి కన్వీనర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వేమిరెడ్డి శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వేమిరెడ్డి తల్లి వేమిరెడ్డి శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా విపిఆర్ సిబ్బంది నెల్లూరు పరిధిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శనివారం నగరంలోని ప్రగతి ఛారిటబుల్ ట్రస్ట్, బివి నగర్‌లో ఉన్న వాత్సల్య సంస్థలో అభాగ్యులకు అన్నదానం చేశారు. అనంతరం గీతామయి వృద్ధుల ఆశ్రమం, చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టుల నిర్వాహకులు మాట్లాడుతూ.. శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. శ్యామలమ్మ జిల్లాకు మంచి నేతను, మనసున్న మహానుభావుడిని ఇచ్చిందన్నారు. తల్లి ఆశయ సాధనకు విపిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

## సీఎం ద్వారా తుఫాన్ సైక్లోన్ ఫైటర్ అవార్డును అందుకున్న కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల కాలంలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం తీవ్రంగా మారి అది తుఫానుగా మారింది. అయితే కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశాలు ఉన్నట్లు తీరం దాటే సమయంలో సుమారు 70బి80 కిలోమీటర్ల ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, వర్ష ప్రభావం ఎక్కువ పడుతుందని వాతావరణ శాఖ తెలపడంతో కావలి నియోజకవర్గం లో అత్యధిక వర్షపాతం పడడం విశేషం. అయితే వర్షం వలన కావలి అర్బన్ ప్రాంతాల్లోని ఎటువంటి అవాంఛనీయ సంఘటన కానీ ప్రాణ నష్టం కానీ జరగకుండా లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలను ముందు జాగ్రత్త చర్యలుగా కావలి మున్సిపల్ కమిషనర్ జోరు వర్షం, తుఫాను సైతం లెక్కచేయకుండా లోతట్టు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి ఆ ప్రాంతంలో నివసిస్తున్న హరిజన, గిరిజనులను ఆ ప్రాంతాల్లో ఇబ్బంది పడుతున్న వారిని ముందు జాగ్రత్త చర్యలుగా పునరావాస కేంద్రాలను చేర్పించడం, అక్కడ వారికి కావలసిన ఆహారము, నీరు, దుప్పట్లు తన సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితులను గమనించుకోవడం తగు జాగ్రత్తలు తీసుకున్నందువలన ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు ప్రాణ నష్టం జరగలేదు. తుఫాన్ కారణంగా కావలి పురపాలక సంఘం కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్‌కి తుఫాన్ సైక్లోన్ ఫైటర్ అవార్డును ప్రకటించడం సీఎం ద్వారా అందుకోవడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కావలి పట్టణము తుఫాన్ వలన అర్బన్ ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు భాగంగా చర్యల్లో అన్ని విభాగాల సిబ్బందికి అన్ని సచివాలయ వార్డు సెక్రటరీ మరియు సహకరించిన కావలి పట్టణ పుర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో.. దేశంలోనే ఏపీనే టాప్

(మొదటి పేజీ తరువాయి)



67 లక్షల 71 మందికి ప్రతి నెలా పింఛన్ పంపిణీ జరుగు తోందన్నారు. వృద్ధులు, వితంతవులకు ఏడాదికి రూ.48 వేలు, దివ్యాంగులకు రూ.72 వేలు పింఛన్ అందుతోందన్నారు. మంచానికి పరిమితమైన వారికైతే ప్రతి నెలా రూ.15 వేలు చొప్పున ఏడాదికి రూ.1.80 లక్షలు ఇస్తున్నామన్నారు. ఈ లెక్కలన్నీ జగన్మోహన్ రెడ్డికి, బ్లూ మీడియాకు కనిపించవన్నారు. తోటపల్లి గూడూరులో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు రూ.74.80 లక్షలు పొందారన్నారు. తల్లికి వందనం పథకంలో 292 మందికి రూ.38.22 లక్షలు లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమం అంటేనే టీడీపీ.. టీడీపీ అంటేనే సంక్షేమమని స్పష్టం చేశారు.

## సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం



(మొదటి పేజీ తరువాయి)

నష్ట నివారణ చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. చంద్రబాబు నాయుడు స్పూర్తితో టిడిపి నాయకులు ఐక్యంగా ఉంటూ పోటీలు పడి తుఫాను సహాయక కార్యక్రమాలలో పాల్గొన్నారన్నారు. ముందు ముందు నాయకులు ఇదే స్పూర్తితో పని చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. నెలలో ఒక రోజు స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మొంథా తుఫాను తుఫాను నష్ట నివారణ చర్యలలో భాగంగా పెన్నా పొర్లుకట్టల మరమ్మత్తులకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి, టిడిపి యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలతో పాటు స్థానిక నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## మాతూరు శ్రీనివాసులు రెడ్డి భౌతికకాయానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాతూరు శ్రీనివాసులు రెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మాతూరు శ్రీనివాసులు రెడ్డి మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హుటాహుటిన విడవలూరులోని ఆయన నివాసానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దివంగత శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రైతు సమస్యలపై చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించిన చేసిన శ్రీనివాసులు రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె భగవంతుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, డిప్యూటీ మేయర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి స్థానిక నాయకులు పూండ్ల అచ్యుత్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన నాయకునికి అధికారులు తోడైతే..

**జలదంకి, మేజర్‌న్యూస్ :** సమర్థవంతమైన నాయకునికి అధికారులు తోడైతే ఎలాంటి సమస్యలైనా ఇట్టే పరిష్కారం అవుతాయని, ఇందుకు నిదర్శనం మొంథా తుఫాను లో అధికారులు కూటమి నేతల పనితీరు పట్ల ప్రజల హర్షమేనని జలదంకి మండలం టిడిపి యువనేత మునగాల తిరుమలరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు అధికార యంత్రాంగం తోడైందని, మెంథా తుఫాన్‌కు ప్రజలు నష్టపోకుండా తీసుకున్న చర్యలు అమోఘం అన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని అధికారులు, ముఖ్యంగా జలదంకి మండలం అధికారుల పనితీరు ప్రజలకు ఎంతో సాయపడిందన్నారు. మండలంలోని గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్న సందర్భంలో అధికారులు ఎక్కడికక్కడ టీంలుగా ఏర్పడి స్థానిక కూటమి నేతలతో కలిసి ప్రజలకు అండగా నిలిచిన వైనాన్ని గుర్తు చేశారు. శనివారం చామదల గ్రామంలోని చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులను తహసిల్దార్ ప్రమీల, యువనేత తిరుమలరెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ.. ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం అని కూటమి ప్రభుత్వాన్ని గురించి తెలియజేశారు. తుఫాను కారణంగా ఏ ఒక్క కుటుంబం పస్తులు ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేత



కార్మికుల, మత్స్యకార కుటుంబాల కోసం నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అందజేసింది అన్నారు. మొంథా తుఫాన్ సమయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలిచిన వైనాన్ని గుర్తు చేశారు. అనంతరం 41 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రమీల, డీటీ శ్రీనివాసులు, వీఆర్‌ఏ ప్రభాకర్, రేషన్ డీలర్ సనికంటి పద్మ,చామదల గ్రామ కుటమి నాయకులు, పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం : కంచర్ల వినోద్ నాయుడు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం, తిమ్మసముద్రం పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జలదంకి మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అవ్వ తాతలకు, ఇతర వృద్ధులకు పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీ అనంతరం ఉదయాన్నే కంచర్ల వినోద్ నాయుడు కొంతమంది అవ్వ తాతల ఇంటికి స్వయంగా వెళ్లారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ 'ఎలా ఉన్నారు?', 'ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా?' అంటూ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు లేవని అవ్వ, తాతలు నాయకుడికి బదులిచ్చారు. 'ఏ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురండి' అని ఈ సందర్భంగా వినోద్ నాయుడు వారికి హామీ ఇచ్చారు.అనంతరం కంచర్ల వినోద్ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రం కూటమి ప్రభుత్వం లోనే అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే ఇది సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామకమిటీ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పెన్షన్స్ పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది ముమ్మరంగా ఇంటింటా పెన్షన్స్ పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీ 09వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు తోట సందీప్, టిడిపి పార్టీ మహిళా నాయకురాలు సుమతి, మరియుతెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలో అనేక గ్రామాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఆత్మకూరు రూరల్ మండలంలో టిడిపి పెద్దలు, నాయకులు, జనసేన నాయకులు, ఆత్మకూరు రూరల్ టీడీపీ అధ్యక్షులు సుంకర పెంచల్ చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని చెర్లోయడవల్లిలో టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్‌రెడ్డి పెన్షన్స్ పంపిణీ చేశారు. ఆత్మకూరు రూరల్ మండలంలో టీడీపీ ఈరోజు ఆత్మకూరు మండలం మహిమలూరు సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా దేవాదాయ ధర్మా దాయ శాఖమాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ జరిగింది.. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వల్లూరు రమణారెడ్డి, రంపతోటి పుల్లయ్య, పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వృద్దులు, వికలాంగులు, వితంతువులు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. పెద్దలు, నాయకులు, జనసేన నాయకులు, ఆత్మకూరు రూరల్ టీడీపీ అధ్యక్షులు సుంకర పెంచల్ చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తాలుకా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ షాజియాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుతం కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గంలోని మండలాలు మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉండడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ అవస్థల నుంచి ప్రజలు బయటపడాలంటే ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయడమే ఏకైక మార్గమన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయించాలన్నారు. ఇందుకోసం పార్టీలకతీతంగా ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తాలుకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదరబాషా, ప్రధాన కార్యదర్శి నజీర్ బాషా, కోశాధికారి అబ్దుల్లోషీద్, సభ్యుడు చెన్నకేశవులు, ఉదయగిరి జిల్లా సాధన సమితి కమిటీ ప్రధాన కార్యదర్శి దస్తగిరిఅహ్మద్, పలువురు విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలపై పలువురు అసంతృప్తి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయాల్లో పనిచేసే శానిటరీ సెక్రటరీల బదిలీలపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న మహిళ శానిటరీ కార్యదర్శులను నగర నియోజకవర్గ పరిధిలోని వార్డు సచివాలయాలకు బదిలీ చేయడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమందికి మాత్రం వారికి అనుకూలమైన ప్రాంతాలకు శానిటరీ అధికారుల సూచనల మేరకు బదిలీలు జరిగినట్లు గుసగుసలాడుకుంటున్నారు. బదిలీల విషయంలో కొంతమంది శానిటరీ అధికారులు తీరు సక్రమంగా లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వార్డు సచివాలయాలో పనిచేసే శానిటరీ కార్యదర్శుల బదిలీలు సక్రమంగా జరగలేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ ఈ బదిలీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములకు ఘున నివాళులు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కావలి వెంగళరావు నగర్‌లో గ్రంథాలయ అధికారి బొమ్మలు కోటేశ్వరి పొట్టి శ్రీరాములు వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మలకొండ రెడ్డి, కోటేశ్వరి వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలు మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ చరిత్రను సంస్కృతిని తెలుసుకోవడానికి పుస్తకాపట్టణాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష ఆయన ఆత్మ బలిదానమే చారిత్రాత్మక మని, 1953 అక్టోబర్ 1న ఆవిర్భావనికి దారి తీసింది ఆ మహనీయుడి త్యాగం ఫలితమే మనకి స్ఫూర్తిదాయకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు కే.బాబు, ఎస్కే. షహయాల, వీ.శివశంకర్, ఎస్డి ఫయాజ్, ఇతరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తిరుమలరెడ్డి కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమం కావలి పట్టణంలోని ఎస్సార్ కన్వర్షన్ కళ్యాణ మండపం నందు శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు..
# వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ఆదేశాలతో, జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనలతో సౌత్ మోపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజ్ ప్రైవేట్ కరణ గురించి చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరు స్పందిస్తూ వారి సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బండ్ల రాజేంద్ర ప్రసాద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం నెల్లూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు షేక్ కరీం బాషా, మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుడు కిరణ్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కె.వెంకటేష్, బీసీ సెల్ కార్యదర్శి రవి కుమార్, గ్రామ ప్రధాన కార్యదర్శి మురళి, గ్రామ స్టూడెంట్ విభాగం అధ్యక్షులు నాని, గ్రామ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్, గ్రామ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, గ్రామ కార్యదర్శి బొప్పరాజు నాగరాజు, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రభుత్వ బాలుర హై స్కూల్ క్రీడా ప్రాణంగంలో డివిజన్ స్థాయిలో క్రీడా పోటీలను ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని, టీడీపీ నాయకులు, నాయకురాలు ఆధ్వర్యంలో ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినులు, విద్యార్థులు, తమ చదువుతోటి, క్రీడలలో కూడా ముందుండాలని సూచించారు. కాబట్టి మన కూటమి ప్రభుత్వం గవర్నమెంట్ పాఠశాలను ప్రోత్సహిస్తుంది. దానిలో భాగంగానే మన ఆత్మకూరులో జరిగినటువంటి, క్రీడా పోటీలు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఎల్లప్పుడూ మన కూటమి ప్రభుత్వంపేద క్రీడా కారులను ప్రోత్సహిస్తుందని, తెలుపుకుంటూ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ సూర భాస్కర్‌రెడ్డి, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్, పట్టణ మహిళా కార్యదర్శి, కొపోల్లు రమాదేవి, 14వ వార్డు కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య యాదవ్. ఐదవ వార్డు కౌన్సిలర్ మహబూబ్ బాషా, రెండో వార్డ్ కౌన్సిలర్, శివ కోటా రెడ్డి, టిడిపి నాయకులు చిన్నపరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ రాజశేఖర్, పాల్గొని క్రీడలను ప్రారంభించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. ప్రత్యేకంగా మర్రిపాడు. ఎంఈఓ తిరుపతయ్య ప్రత్యేకంగా పాల్గొన్నారు. స్పోర్ట్స్ ఇన్‌చార్జ్. మహేష్, ఏవి సురేష్, ముని కుమార్, రాజా, బాబు, వాసు, ప్రసాద్ అందరూ క్రీడలలో పాల్గొన్న బాలికలకు బాలురకు తగిన ప్రోత్సాహాన్ని అందించారు. ముఖ్యంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి శైలమ్మ క్రీడాకారులను ఎంతో ఉత్తేజపరిచి ప్రోత్సహించారు. పాల్గొన్నటువంటి రాజకీయ నాయకులకు ఉపాధ్యాయ సంఘం అంత కూడా ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడారంగంలో విలువలు, విశ్వసనీయత ఉండాలి

**అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జి.వేణుగోపాల్**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** క్రీడారంగంలో విలువలు విశ్వసనీయత ఉండాలని అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జి.వేణుగోపాల్ అన్నారు. ఆర్‌వైఎస్ సీజన్-6 ముత్తుకూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో ప్రథమ బహుతిని గెలుచుకున్న జిఎస్‌ఆర్ టీం (గంట సాంబశివరావు)లోని ప్రతి క్రీడాకారుడుకి ఆడిదాస్ కంపెనీ పుమా షూస్ ను ఆయన శనివారం అందజేసినారు. మండల కేంద్రంలో షాదీ మందిర్ నందు జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గత 14 సంవత్సరాలుగా తన తండ్రి గంటా సాంబశివరావు జ్ఞాపకార్థంగా క్రీడాకారులకు ఏకెపిఎల్ వైస్ ప్రెసిడెంట్ గంట సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యా, వైద్యం, క్రీడలకు సాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ బీసీ నాయకులు ముత్యం గౌడ్, దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ హరీష్, ఆర్‌వైఎస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఎల్లం గారి ఎల్లయ్య, కోడూరు రవి, సుధాకర్, అక్కయ్య గారి ప్రసాద్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మరాజు చెరువులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుచెరువులోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కళాకారులు, స్పోజ్ పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు స్వహస్తాలతో పింఛన్లు అందజేశారు. ఆయన ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, 'ప్రతినెలా మీకు పింఛన్ సమయానికి అందుతుందా? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు?' అని ఆరా తీశారు. లబ్ధిదారులు తమకు ప్రతి నెలా మొదటి తేదీన పింఛన్ సమయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలను అమలు చేస్తున్నారు. వాటిలో ముఖ్యమైనది ఎన్టీఆర్ భరోసా పథకం. ఈ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కళాకారులు వంటి అనేక వర్గాలకు గౌరవప్రదమైన జీవనం అందించే విధంగా ప్రతినెలా మొదటి తేదీన



పింఛన్ అందించే విధానం ప్రారంభమైంది. ఇది ప్రభుత్వ ప్రజా సంక్షేమ నిబద్ధతకు నిదర్శనం' అని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సమయానికి, పారదర్శకంగా పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలతో అధ్వానంగా ఆర్ అండ్ బి రోడ్డు





**జలదంకి, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు జలదంకి లోని పద్మావతి కళ్యాణ మండపం ముందు, ఇండియన్ గ్యాస్ సమీపంలో కావలి- ఉదయగిరి ఆర్ అండ్ బి రోడ్డు అద్వానంగా మారింది. జలదంకి, ఉదయగిరి, కడప వైపు పలు వాహనాలు తిరుగుతూ ఉంటాయిరోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ఈ రోడ్డుపై ద్వి చక్రవాహనదారులు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు, ఆదమరిస్తే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా రోడ్డుపై ఉన్న గుంతలను కనీసం మట్టితోనైనా నింపి ప్రమాదాలను నివారించాలని ఆర్ అండ్ బి అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# నిధులు దుర్వినియోగంపై విచారణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని నిర్వాసిత గ్రామం శంభుని తోపు నందు మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మనబడి నాడు-నేడు నిధులు దుర్వినియోగంపై శనివారం రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఈ స్కూల్ నందు గతంలో పనిచేసిన హెడ్మాస్టర్ విజయలక్ష్మి పై విచారణ జరిగింది. విచారణకు గత హెడ్మాస్టర్ హాజరయ్యారు. సుమారు ఒక లక్ష తొమ్మిది వేల రూపాయలు దుర్వినియోగం అయినట్లు అధికారులు గుర్తించారు. కాంట్రాక్టర్‌కు పనులు చేయకుండానే అప్పటి అధికారులతో కలిసి టైల్స్ కొనుగోలుకు డబ్బులు ఇవ్వడం జరిగింది. టైల్స్ స్కూలుకు సరఫరా కాకపోగా పనులు జరగలేదు. ఈ సంబంధించి రికార్డు నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి వెంకటసుబ్బయ్య విచారణ చేశారు. ఈ విచారణలో నిధులు దుర్వినియోగం అయినట్లుగా అధికారులు తెలుసుకున్నారు. గంటపాటు విచారణ కొనసాగింది. రికార్డు సక్రమంగా చేసి ప్రస్తుతం పనిచేస్తున్న హెడ్మాస్టర్ కు అప్పజెప్పాలని విచారణ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ బలరాం, విద్యాశాఖ ఉన్నతాధికారులు మధుసూదన్, హేమ సుందర్, గుడ్ గరల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు, భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోకవర్గంలో పలు గ్రామాల్లో రహదారులు, పంచాయతీ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పంచాయతీ రాజ్ డీఈ సీహెచ్ మణికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి గ్రామ సడ్ యోజన పథకం-4 కింద నియోజకవర్గంలో తెడ్డుపాడు, గమళ్లపాళెం, లింగరాజు అగ్రహారం, భీమవరప్పాడు, పొట్టిపల్లి, రేణమాల, గుడినరవ, కొత్తపల్లి, నల్లబోతులవారి కాలనీలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.20 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే బ్రహేశ్వరం, వేముల పాడు, రామ వరప్పాడు, కుమ్మరకొండూరు, శెట్టిపాళెం, ఏ.కిస్తీపురం, దాసరిపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.2.24 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. అలాగే నియోజకవర్గం లో అంసపూర్తిగా ఉన్న 15 ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాల మరమ్మ త్తులకు రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. 15వ ఆర్థికసంఘం నిధుల కింద పెద్దిరెడ్డిపల్లి, జి.కొండారెడ్డిపల్లికి రూ.36 లక్షలు, సాయిపేట గ్రామానికి రూ.42లక్షలతో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరాలు మంజూరయ్యాన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహిక బహుమతులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలోని గురుకుల పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన 9 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను శనివారం ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీలు పంపిణీ చేశారు. వ్యాసరచన, చిత్రలేఖనం, చర్చ వేదిక పోటిలలో విద్యార్థులు పాల్గొనగా మొదటి మూడు స్థానాలు సాధించిన 9మంది విద్యార్థులకు అభినందిస్తూ ఈ బహుమతులు అందించారు. చదువుతోపాటు ఇతర విభాగాల్లో కూడా విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనబరిచి మంచి భవిష్యత్తుతో ఉండాలని మహిళల పట్ల జరిగే అఘాయిత్యాలపై అవగాహన కలిగి వాటిని ఎదుర్కొనే విధంగా విద్యార్థులు చైతన్యవంతులు కావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఐ గంగాధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపకులు హాజరయ్యారు.

# మున్సిపల్ పరిధిలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో శనివారం ముమ్మరంగా నిర్వహించారు. వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి సూచనలతో మున్సిపల్ పరిధిలోని 19, 05 వార్డుల్లో నిర్వహించారు. 19వ వార్డులో వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కొండా స్వరూపరాణి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. మెడికల్ కళాశాలల ప్రైవేట్ పరం చేయడం వల్ల ప్రజలకు జరిగే నష్టాలను వివరించి కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు తెలియచేసి ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి న్న సమయంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్య కల సాకారం దిశగా కృషి చేశారని, కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో వైఎస్సార్సీపీ నాయకులు ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శ్రీ నిత్యన్నదాత, శ్రీ సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన 10కుటుంబాలకు 10వేల రూపాయల వంతున శనివారం ఒక లక్ష రూపాయలు పంపిణీ చేసి తన దాతృత్వం చాటుకున్నారు. 2వ వార్డు పరిధిలోని, గంధాల అంకమ్మ, 3వ వార్డు పరిధిలోని షేక్ ఖాదర్ భాషా, 9వ వార్డు పరిధిలోని, గీతాల భారతి, రామిశెట్టి సుబ్బారావు, 16వ వార్డు పరిధిలోని వాసిలి శివయ్య, 18వ వార్డు పరిధిలోని, వెండిపల్లి అంకమ్మ, 19వ వార్డు పరిధిలోని షేక్ సత్తార్ సా, 22వ వార్డు పరిధిలోని శానంపూడి లక్ష్మమ్మ, 23వ వార్డు పరిధిలోని చీర్రా నారాయణ రెడ్డి, కోమరగిరి ఆదెమ్మ, ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ కుటుంబాలను పరోక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వరరెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల రూపాయల వంతున మొత్తం 1,00,000 రూపాయలను దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మీ కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో మాలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్, నెల్లూరు పాలెం, హాస్పిటల్ ఎదురుగా మంచినీరు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ ఈనాడు మా కుటుంబ సభ్యులు మరణిస్తే మాకు 10వేలు దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నాను అంటూ మీరు మాకు అండగా నిలుస్తున్నారు. మీలాంటి గొప్ప వ్యక్తి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ దేవుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలి అంటూ సంకల్పాన్ని పట్టుదలతో ముందుకు నడిపించి 58 దినాలు నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ వారికి జనసేన పార్టీ తరపున ఘన నివాళు లర్పిస్తున్నామని, మహానుభావుల స్ఫూర్తితో మన నేల కోసం కలిసి నడుద్దాం అంటూ జనసేనాని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సంకల్పానికి కలసి కృషి చేద్దామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ నెల్లూరు సిటీ, ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్ వద్దగల వారి విగ్రహానికి మాలలు వేసి జనసేన నాయకులు ఘన నివాళులర్పించారు. తెలుగు వాడి ఖ్యాతి చాటి చెప్పేలా ప్రపంచం మనవైపు తిరిగి చూసేలా ప్రతిష్టాత్మకంగా అమరావతి రాజధాని నిర్మిస్తున్న కూటమి ప్రభుత్వానికి సగర్వంగా స్వాగతిద్దాం. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రానికి నాంది పలికిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తిని ముందుకు నడిపిస్తూ జనసేన పార్టీ ఆవిర్భావ సభలో సైతం శ్రీ పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణమని జనసేన అధ్యక్షులు పలమార్లు వారి స్ఫూర్తి గుర్తు చేస్తూ మహానుభావుల స్ఫూర్తిని ముందుకు నడిపిస్తూ మన నేల కోసం కలిసి నడుద్దాం అన్న డిప్యూటీ సీఎం సంకల్పానికి మద్దతుగా నిలుద్దాం. మన సంస్కృతి,మన సాంప్రదాయం, మన తేనె లొలికే తెలుగు తనం. మన నేల కోసం కలిసి నడుద్దాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యాలయం ఇన్‌చార్జ్ జమీర్, సీనియర్ నాయకులు బెల్లపు సుధామాధవ్, గుర్రం కిషోర్, హరి, వర్షన్, శ్రీకాంత్ వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన పీడీ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్, అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో శనివారం నాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హన సుజన్ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని యనమల వారి దీన్నె, చింతారెడ్డిపాలెం అంగన్వాడీ కేంద్రలను సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో జరిగే ప్రీస్కూల్ కార్యక్రమాలను, రిజిస్టర్ పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పిల్లల బరువులను ఎత్తులను పోషణ ట్రాకర్ యాప్ నందు పరిశీలిం చారు. అదేవిధంగా ప్రధానమంత్రి మాతృ వందన యోజన గర్భవతులు రిజిస్ట్రేషన్ గురించి పరిశీలించారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్, అర్బన్ సిడిపిఓ టి.అరుణ, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఆత్మకూర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు వారి ఆదేశాలతో చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామం నందు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు 24 ఎల్ సోమశిల కాలువ చైర్మన్ ఉడత హజరత్తయ్య, పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కీటక జనత వ్యాధుల నియంత్రణకు చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కీటక జనీత వ్యాదుల నియంత్రణనకు చర్యలు చేపట్టారు. శనివారం కార్యక్రమంలో భాగంగా పర్మి నెంట్ వాటర్ బాడీస్ నందు జిల్లా మలేరియా అధికారి హుస్సేన్ అమ్మ ఆదేశాల మేరకు ఉదయ గిరి సబ్ యూనిట్ పరిధిలో గుర్తించబడిన 6 ప్రదేశాలలో శనివారం గంబుషియ చేపలను విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారాదోమలు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల లార్వాదశలోనే దోమలను అరికట్ట వచ్చునని ఉదయగిరి మలేరియా సభ్యుడిటీ అధికారి షేక్ గాజుల నౌషాద్ బాబు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సీహెచ్‌ఓ శివ కుమారి. హెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్‌ఎస్ చెన్నయ్య, ఎంపీహెచ్‌ఏ శ్రీనివాసులు, మన్సూర్ అలీ, ఏఎన్‌ఎం , ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంపై మండల స్థాయి పోటీలు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యంగం పై విద్యార్థులకు మండల స్థాయి పోటీలు శనివారం ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. భారత రాజ్యాంగంపై మండలంలోని ఉన్నత పాఠశాలల స్థాయిలో ఎస్సే రైటింగ్, ఎలక్ట్రిషన్, క్విజ్ కాంపిటీషన్స్ నందు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను ఇటువంటి కాంపిటీషన్స్ వల్ల వెలికి తీయబడతాయని ఈ కాంపిటీషన్స్ నందు విద్యార్థుల యొక్క సృజనాత్మకత బయటపడు తుందని తెలియజేశారు. ఈ మండల స్థాయి కాంపిటీషన్స్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం విద్యార్థినిలు టి.సంజన, ఎన్.మధుప్రియ అదేవిధంగా ఏపీఆర్ఎస్ గండిపాలెం విద్యార్థి డి.పూర్ణేష్ ఎంపిక అయ్యారని తెలియజేశారు. వీరికి తదుపరి ఉదయగిరి నియోజకవర్గ స్థాయిలో కాంపిటీషన్స్ ఉంటాయని తెలియజేశారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఆవుల సీనయ్య, చిట్టెమ్మ కుమారుడు వెంకటేశ్వర్ల వివా కార్యక్రమం శనివారం అల్లూరు మండలం నార్త్ మాపూరు గ్రామంలో డివిఆర్ కళ్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై నూతన వధువు వదలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత అభివృద్ధి తోడుగా మేకపాటి కుటుంబం

**స్వంత నిధులతో కంపసముద్రం, బాటలో వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం : మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెట్ట నియోజకవర్గమైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల అభివృద్ధికి మేకపాటి కుటుంబం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం కంపసముద్రం, బాట గ్రామాల్లో స్వంత నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌లను ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేకపాటి ఫృద్విరెడ్డి, స్థానిక ప్రజాప్రతి నిధులు, వైఎస్సార్సీపీ నాయకులతో కలసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల అభివృద్ధికి తామెప్పుడూ ఉంటామని, పిలిస్తే పలికే దూరంలో ఉంటామని అన్నారు. ఎన్నికల సమయంలో ఎందరో మభ్య పెట్టే మాటలు చెబుతుంటారని, తాము అలా కాదని, చెప్పిన మాట మీద నిలబడుతామన్నారు. కంప సముద్రం, బాట గ్రామాల్లోని కాలనీల్లో తాగునీటి సమస్య ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్వంత నిధులు వెచ్చించి ప్రజలకు అందుబాటులో ఉండేలా వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. స్థానికంగా ఉండేవారు ఘర్షణలకు, తగవులను ఎన్నికలకు తీసుకురాకుండా గ్రామాభివృద్ధికి అందరం కృషి చేద్దామని, మన ప్రాంత క్షేమం కోరే వారికి ప్రజలంతా తోడుగా నిలవాలని, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు. మేకపాటి కుటుంబం మన ప్రాంత అభివృద్ధికి ఎప్పుడూ ముందుటుందన్నారు. తాను ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో విద్యాభివృద్ధి కోసం ఎంతో తోడ్పాటునందించామని, ఇక్కడ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజు రీయంబర్స్ మెంట్ కారణంగా మన ప్రాంతంలో కూడా విద్యాధికులు అధికంగానే ఉన్నారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డితోపాటు ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెస్ ఛార్జీలు కూడా విద్యార్థులకు తీసుకురావడంతో ఇంకా చదువుకునే వారి సంఖ్య పెరిగిందని, ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో మభ్య పెట్టేందుకు చేసే పనులు కావని, ఇంకా ఎన్నికలకు మూడున్నర సంవత్సరాలు ఉందని, మన ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన ప్రాంత అభివృద్ధి కోసమే శ్రమిస్తున్నామని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మేకపాటి వారంటే గొప్ప పేరు ఉందని, అక్కడ హాజరైన ఓ వ్యక్తి మేకపాటి కుటుంబం అంటేనే రెండు రాష్ట్రాల్లోని గొప్ప పేరుందని చెప్పుకొచ్చారని, ప్రముఖ నటులు చిరంజీవి దగ్గరి బంధువే ఈ మాటలు చెప్పారని, అదే మేకపాటి కుటుంబం తెచ్చుకున్న పేరు అన్నారు. మేకపాటి కుటుంబం ఎప్పుడూ సంపాదించిన దాంతోనే అందరికి మంచి చేయాలనే కృషి చేశామని, ఇప్పటి వరకు ఇతరుల సొమ్ము ఆశించలేదని, అది మాకు దేవుడిచ్చిన గుణమని పేర్కొన్నారు. హైలెవల్ కెనాల్, రిజర్వాయర్ మన ప్రభుత్వంలో పూర్తవుతుందని, రిజర్వాయర్ పూర్తయితే 20వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ ప్రాంతానికి ఇచ్చిన వరమని, దివంగత మంత్రి గౌతమ్ రెడ్డితో కూడా ఈ విషయం చెప్పానని, కంప సముద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో తప్పకుండా రిజర్వాయర్ పూర్తి చేస్తామని చెప్పారని, అయితే ఆయన నాకంటే ముందుగానే మనల్ని వదిలి వెళ్లిపోయారని, తప్పకుండా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే విధంగా మా కుటుంబం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రజాప్రతినిధుకు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావుపాళెంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం గ్రామంలో వైఎస్సార్సీపీ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు, జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటుపరం చేయడం వల్ల జరిగే నష్టాలను వివరించి కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు తెలియ చేసి ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలన ప్రారంభమయ్యే వరకు కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్నాయని, జగనన్న తన ప్రభుత్వంలో ఏకంగా 17 మెడికల్ కళాశాలలను ఈ రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. ఈరోజు జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ప్రైవేట్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ వైద్య విద్యను పేద ప్రజలకు అందని ద్రాక్షలా చేస్తున్నారని, దీనిని అందరం సమిష్టిగా అడ్డుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చాపురాళ్లపల్లి, మంగుపల్లి, చిలకలమర్రి, గౌరవరం, లింగంగుంట గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బొడ్డు గిరినాయుడు, చంద్ర హజరత్ నాయుడు, అప్పారావుపాళెం వైఎస్సార్సీపీ మైనారిటి నాయకులు అబ్ధుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# 36వ డివిజన్ అంబేద్కర్ నగర్ నందు రచ్చబండ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 36వ డివిజన్ అంబేద్కర్ నగర్ నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 36వ డివిజన్ అంబేద్కర్ నగర్ కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 36వ డివిజన్ ఇన్‌చార్జ్ గా బాబి భగత్ నియమించడం జరిగిందని తెలియజేశారు. అలాగే గతంలో రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలకు 8వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యేటువంటి పరిస్థితుల్లో 3వేల కోట్ల రూపాయలతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో 5మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగింది. ఒక మెడికల్ కళాశాల అధ్యాపకుల నియమించకపోవడం వలన ప్రారంభం కాలేదు. మిగిలిన 11 మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో నిర్మాణం జరుగుతూ ఉన్నాయి. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం ఈ 17 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం చాలా దారుణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇస్కపాలెం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఇస్కపాలెం గ్రామంలోని గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.శ్రీనీత రెడ్డి నిర్వహించారు. తుపాన్ బాధితులకు సేవలందిస్తూ ప్రజల మనస్సు గెలుచుకున్న నాయకుడు సోమిరెడ్డి అని ఆమె తెలిపారు. బీజేపీ నాయకులు గోత్తల నరేష్, టీడీపీ నాయకులు కాకి శివశంకర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న పరసును తిరిగి వారికి అందజేసిన ఆర్టీసీ డీఎం



**కావలి, మేజర్‌న్యూస్ :** సిద్ధన కొండూరు గ్రామానికి చెందిన పైడి కిషోర్ శనివారం కావలి ఆర్టీసీ బస్టాండ్లో దిగి కూలింగ్ షాప్ దగ్గర ఉన్న పరుశుని మరిచిపోయి వదిలివేయడం జరిగింది. ఈ విషయాన్ని ఆ ప్రయాణికుడు బస్టాండ్‌లోని విచారణ కేంద్రంలో ఫిర్యాదు చేశారు. అదే సమయంలో గ్రీన్ షాపులు కూల్ డ్రింక్ షాప్‌లో పనిచేస్తున్న వ్యక్తి పరుసు కింది పడిపోవడం గమనించి ఆ పరుశును తీసుకువచ్చి విచారణ కేంద్రానికి అప్పచెప్పారు అనంతరం బస్ స్టేషన్ మేనేజర్ ఎం.రామకృష్ణ బస్టాండ్ లోని ఉన్న అవుట్ పోస్ట్ డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో పరుసు పోగొట్టుకున్న వ్యక్తి వివరములు అడిగి తెలుసుకుని, అందులో ఉన్న వస్తువులు అతను చెప్పిన విధంగా 23వేల రూపాయల విలువైన ఒక బంగారు ఉంగరం ఉన్నది అనంతరం కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ పరుచు పోగొట్టుకున్న పైడి కిషోర్‌కు అందజేశారు.

# అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి

**● సామజిక వేత్త మాలకొండా రెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం అవినీతి వ్యతిరేక చట్టాలవపై అవగాహన పెంచుకొని మహాత్మా గాంధీ కలలు కన్న అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మలకొండా రెడ్డి కోరారు. కావలి టౌన్‌లో జనతాపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సింగంశెట్టి ప్రియాంక ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ.. అవినీతి వ్యతిరేక చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు .మన దేశ ఆర్థిక, రాజకీయ, సామజిక పురోగతి కి అవినీతి ఒక ప్రధాన అవరోధమని తెలిపారు. ముఖ్యంగా అవినీతిని నియంత్రించడానికి కేంద్ర స్థాయిలో సీవీసీ, సీబీఐ, లోక్ పాల్ రాష్ట స్తాయిలో ఏసీబీ, సీఐడీ, లోక యుక్తా ద్వారా అవినీతిని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారని, లంచం ఇవ్వడం తీసుకోవడం నేరం అని, పెరుగుతున్న అవినీతిని నియంత్రణ చేయడానికి ప్రజా ప్రతినిధులు, పౌర సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఆఫీసర్ ఆళ్ల వేమరాజ్, ఎ.ప్రేమ్ చందు వర్మ, అశోక్ బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# మేమంతా ఒకటే వర్గం.. వర్గాల ప్రసక్తే లేదు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తెలుగుదేశం పార్టీ నాయకులందరూ ఒకటే వర్గంగా ఉన్నామని వర్గాల ప్రసక్తే లేదని మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి తెలిపారు. శనివారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం ఓ దినపత్రికలో ఎంపీ వర్గం ఎమ్మెల్యే వర్గాలని కథనాలు రాసి అభూత కల్పన చేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి వర్గాలు లేవని దానికి ఉన్నట్లుగా కథనాన్ని రాయడం దుర్మార్గం చర్యగా అభివందించారు ఎంపీకి గాని ఎమ్మెల్యే గాని మాకు గాని ఎలాంటి విభేదాలు లేవని ఇలాంటి సందర్భంలో మీరు ఎన్ని కుతంత్రాలు కుట్రలు పండిన అవి అవి చెల్లవని మీ కలలు ఫలించవన్నారు. మేమంతా సమన్వయంగా కలిసి పనిచేస్తున్నామని మా ఎమ్మెల్యే ఎంపీ మమ్మల్ని ఎప్పుడూ ప్రత్యేకంగా చూడలేదని అందరం కలిసే పయనిస్తున్నామన్నారు అదేవిధంగా సీనియర్ తెలుగుదేశం నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. శుక్రవారం జరిగిన ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం అది మా అంతర్గత ఒప్పందం ప్రకారమే జరిగిందని దానిపై రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదన్నారు. మేము ఇరువురం కూడా కలిసే ఉన్నామని కొన్ని శక్తులు మా మధ్య దూరి మనస్పర్థలు కల్పించాలని అందుచేతనే కొంచెం దూరమయ్యామన్నారు ఈ విషయాన్ని అదునుగా తీసుకొని ఓ దినపత్రిక పిచ్చి రాతలు రాయడం ఎంత మాత్రమూ సమంజసమన్నారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చూపించడం ఆ కరపత్రానికి అలవాటేనని తెలిపారు. మా మధ్య ఎలాంటి విభేదాలు గానీ వర్గాలు కానీ లేవని అందరం ఎంపీ ఎమ్మెల్యేలతో కలిసి సమన్వయంగా పని చేస్తున్నామని తెలిపారు. మా సమైక్యత ఆ పత్రిక ఏదో విధంగా కనిపించిందేమోనన్నారు. మాదంతా ఒకటే వర్గం అదే తెలుగుదేశం వర్గం అని తెలిపారు. అలాగే ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓ దినపత్రికలో వచ్చిన కథను పూర్తి అవాస్తమని గతంలో జరిగిన ఒప్పందం ప్రకారమే ఈ తీర్మానం జరిగిందని తెలిపారు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మనిషిని ఆయనతో పాటుగా తెలుగుదేశం పార్టీలో చేరానని ఇప్పుడు అందరం ఒకే కుటుంబంలో ఉన్నామన్నారు. ప్రస్తుతం మాలో ఎలాంటి విభేదాలు లేవన్నారు కాలానుగుణంగా జరగాల్సిన విషయం జరిగిందే తప్ప విభేదాలు కారణం కాదని మాదంతా ఒకే కుటుంబంగా ఉన్నామన్నారు పార్టీకి నష్టం కలగకుండా బేసిజాలకు పోకుండా ఎంతో నిబద్ధతతో ఉన్నాన్నారు. ఇప్పుడు నాకు ఎంతో సంతోషంగా ఉందని అవిశ్వాసం నెగినందువల్ల నాకు ఎలాంటి బాధ లేదని మండలంలో ఈ ప్రజల మధ్య ఎంతో విశ్వాసాన్ని పొందాలని తెలిపారు. ఇదే నాకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఇప్పటికి ఎప్పటికీ మేమంతా ఒకటేనని ఒకే వర్గంగా పనిచేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య హాస్పిటల్ కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాస్ నాయుడు బుక్కాపురం ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి దంతులూరి వెంకటేశ్వర్లు గణపం సుదర్శన్ రెడ్డి పాములపాటి మాల్యాద్రి గురజాల వాసు నాయుడు షేక్ రఫీ గంగపట్ల హజరత్ ఉప్పుటూరి రత్నం గాలి శేషయ్య ఎం.రాయుడు గవ్వల మల్లికార్జున తిరుపతి ఆచారి తన్నయ్య దిద్దుగుంట శ్రీనివాసులురెడ్డి కేఎస్ నాయుడు బి.జయంత్ రెడ్డి జి.రామచంద్ర రెడ్డి భోజనపు ఆనంద్ తదితరులు ఉన్నారు.

# వైకాపా పరిపాలనలో పరిశ్రమల్లో దోపిడీ

## మండల టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో పరిశ్రమల్లో దోపిడీ జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ విమర్శించారు. శనివారం మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జనరల్ సెక్రెటరీ శ్రీధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బోలిగర్ల శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకులు ముత్యం గౌడ్, వావిల జనార్ధన్, నాగార్జున, మహిళా నాయకురాలు కల్పన, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు నీలం రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పై విమర్శలు చేశారు. ఏపీ జెన్‌కో రోడ్ మార్గంలో వాహనాలు ఆపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డబ్బులు వసూలు చేయిస్తూ ఉన్నారని రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి చేసిన ఆరోపణల పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు నీలం మాట్లాడారు. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల నిరుద్యోగులు ఉపాధి కోసం వాహనాల ఆపి డిఓ ఇస్తున్నారని ఆయన అన్నారు. వాహనదారులు గ్రామస్తుల మధ్య సఖ్యత వల్ల ఇది నడుస్తుందన్నారు. దోచుకోవాల్సిన అవసరం ఎమ్మెల్యే సోమిరెడ్డికి లేదని అలాంటి అలవాటు బుద్ధి మాజీమంత్రి కాకాణికి ఉందని ఆయన విమర్శించారు. వైసిపి ప్రభుత్వం లో అనేక అక్రమాలు అవినీతి ప్రభుత్వ, ప్రైవేటు థర్మల్ కేంద్రాల్లో జరిగినట్లు పార్టీ అధ్యక్షులు ఆరోపించారు. ఏపీ జెన్కో థర్మల్ కేంద్రంలో 100 కోట్ల రూపాయలు నష్టం జరిగిందని దానికి వైసిపి పార్టీ నాయకుడు జానకి రామిరెడ్డి కారణం కాదా అంటూ పార్టీ అధ్యక్షులు ప్రశ్నించారు. రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి విమర్శలు మానుకోవాలని పార్టీ అధ్యక్షులు సూచించారు. అభివృద్ధి పైన బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ బస్టాండ్ వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం మీరా మధు మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంను నవంబరు 1వ తేదీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబరు 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్‌గా మారిందని చెప్పారు. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ఆలోచన నిజమైన రోజని అన్నారు. ఆ రోజునే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ లేదు కాబట్టి పూర్వపు ఆంధ్రరాష్ట్ర అవతరణ అయిన అక్టోబరు 1న జరుపుకోవాలనే ఒక వాదన ఉన్నప్పటికినీ మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన నవంబరు 1న మాత్రమే అవతరణ దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించి పాత సంప్రదాయాన్నే పాటించడం జరిగిందన్నారు. ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అమర్తలూరు చెంచయ్య, ఆకులూరు విజయ్ కుమార్, పొట్టి సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ పిన్నెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్' ప్రారంభం

**వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్ష**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల కేంద్రంలో బయ్యపురెడ్డి రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్' కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వింజమూరులో నూతనంగా ప్రారంభమైన 'ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్' స్థానిక ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో సమగ్ర సేవలను అందించి ఈ సంస్థ మరింత అభివృద్ధి చెంది, ఈ ప్రాంతంలో విశ్వసనీయమైన ఈవెంట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తూ రవిశంకర్ రెడ్డి, ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్ పంపిణీలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ-2 కొత్తూరు గ్రామంలో శనివారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బోగోలు మండల పరిధిలో 5,999 ఫించన్ దారులు ఉన్నారని, రెండు కోట్ల 62 లక్షల 57వేల 500 రూపాయలు నగదును సచివాలయ సిబ్బంది సెక్రటరీలు సమక్షంలో పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, విశ్వనాథరావుపేట పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాంధీ, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వర్షం వస్తే ప్రభుత్వ ఆసుపత్రికి

## వెళ్లాలంటే భయాందోళనలో రోగులు




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వర్షం పడితే చాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోవడానికి నరకయాతనగా ఉంటుందని రోగులు చికిత్స కోసం రావాలంటే ముందుగా గుంతల మయంలో ఉన్న బురద నీటిని దాటక తప్పట్లేదు హెల్త్ సెంటర్స్ ముందు సరైన డ్రైనేజ్ సిస్టం లేకపోవడంతో వర్షం పడ్డ ప్రతిసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నీటితో నిండిపోతుంది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలతో వచ్చే ప్రజలు తడిసిన గుంతల బురద నేలపై నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే దాదాపు నీరు మొత్తం నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఇది వైద్య కేంద్రం లేక వైద్య కేంద్రం ముందు చెరువ అన్నట్టు తలపించేలా నీరు, గుంతల సమయంలో గవర్నమెంట్ హాస్పిటల్కు, వచ్చే ప్రజలకు రోగులకు, వైద్య సిబ్బందితో సహా ఈ దారిలో నడవాలంటే ఇబ్బంది పడుతున్నారని కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు మార్గంసక్రమంగా నిర్మించకపోవడం గమనార్హం మండలంలోని ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలంటేనే భయాందోళన చెందుతున్నారని తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు హాస్పిటల్‌కి వచ్చే రోగులు కోరుచున్నారు.







## శ్రీ రంగనాథుని పాదాల చెంత పెన్నమ్మ పరవళ్లు..

గత వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా సోమశిల జలాశయం నుండి విడుదల చేసిన నీటి ప్రవాహం నెల్లూరు పెన్నా వంతెన ద్వారా సముద్ర తీరానికి భారీగా పర్వాలు తొక్కుతూ కదలి పోతున్న దృశ్యాలు.

స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కోదండ పాణి.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు మేలు

### డీసీ పల్లిలో పింఛన్లు అందజేసిన కలెక్టర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థికంగా భరోసా కలుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శనివారం మర్రిపాడు మండలం డీసీ పల్లి గ్రామంలో మండల అధికారులు, సచివాలయాల సిబ్బందితో కలిసి కలెక్టర్ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించడం పట్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా పింఛన్లు అందిస్తున్నామని, ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ చేసి నూరుశాతం పింఛన్లు మొదటిరోజే పూర్తయ్యేలా జిల్లా అధికారులు, సచివాలయాల సిబ్బంది పనిచేస్తున్నట్లు చెప్పారు. రూ.4వేలు నుంచి రూ.15వేల వరకు అందిస్తున్న పింఛన్ సొమ్ము వలన లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.

### మొంథా తుపానులో జిల్లా యంత్రాంగం పనితీరు భేష్

జిల్లాలో ఇటీవల సంభవించిన మొంథా తుపాను సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం సమర్థ వంతంగా పనిచేసిందని కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. తుపాను సమయంలో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన పెద్దగా నష్టం జరగలేదన్నారు. జిల్లాలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు ముఖ్యమంత్రి అవార్డులు ప్రదానం చేశారన్న కలెక్టర్, ఇది అందరికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు, మండల తెలుగుదేశం అధ్యక్షులు దేవరాల గంగాధర్ యాదవ్, తహసీధార్, ఎంపీడీఓ, పలువురు మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం

### ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్ ఆర్‌టీసీ నెల్లూరు రీజియన్‌కు చెందిన ఇద్దరు ఉద్యోగులు విధి నిర్వహణలో మరణించిన ఘటన పట్ల ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన మృతుల కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన ఉద్యోగులు నెల్లూరు టూ డిపో డ్రైవర్ వెంకయ్య (సుమారు 59 సం.), నెల్లూరు వన్ డిపో కండక్టరు రాఘవయ్య (సుమారు 56 సం.) ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి శనివారం ఉద్యోగుల నివాసాలకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆర్టీసీ రీజినల్ డిప్యూటీ మేనేజర్ సమీమ్, వన్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, టూ డిపో మేనేజర్ శ్రీమతి కరీమున్నీసా కూడా వారిని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం ఆర్టీసీ తరపున ఒక్కో కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25వేల రూపాయలు చొప్పున అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులు డ్యూటీలో మృతి చెందారు కాబట్టి, ఆర్టీసీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి కుటుంబాలకు అందాల్సిన ఉద్యోగ ప్రయోజనాలు, నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో వ్యక్తిగతంగా నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను,' అని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు తమ పిల్లలకు ఉద్యోగావకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చైర్మన్ స్పందిస్తూ, చట్టబద్ధంగా వారికి ఉన్న అవకాశాలను పరిశీలించి, వారి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, న్యాయం జరిగేలా తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతి రైతుకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కలివేలపాలెం, మాదరాజు గూడూరు గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొంతమంది యూరియాపై వదంతులు సృష్టిస్తున్నారు. ఆ వదంతులు నమ్మవద్దు. నెల్లూరు రూరల్‌లో రైతులకు పంటకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం టిడిపి నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు సీఎం నుంచి కమిషనర్‌కు అభినందనలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మొంథా తుఫాను సమయంలో అందించిన ఉత్తమ సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో 'సైక్లోన్ మొంథా ఫైటర్'గా కమిషనర్‌ను ముఖ్యమంత్రి గౌరవిస్తూ సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేశారు.

## విఎస్‌యూ విద్యార్థిని ఎన్.బేబీకి డాక్టరేట్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థిని ఎన్.బేబీకి డాక్టరేట్ లభించింది. ఆచార్య సుజా ఎస్.నాయర్ మార్గదర్శకత్వంలో (ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీఎ విద్యార్థులు సామాజిక వ్యాపార రంగంలో పాల్గొనే ఉద్దేశాలను ప్రభావితం చేసే వ్యక్తిగత లక్షణాలపై అధ్యయనం) అనే అంశంపై ఆమె పరిశోధన పూర్తి చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్.బేబీ చేసిన పరిశోధన సామాజిక వ్యాపార స్ఫూర్తిని పెంపొందించే విలువైన అధ్యయనం, అని అభినందించారు. విశ్వవిద్యాలయానికి గౌరవం తెచ్చిన బేబీకి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## అధికారంలోకి వచ్చాక అవినీతి లెక్క తేలుస్తా..

### మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలో అవినీతి లెక్క తేలుస్తామని మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం ముత్తుకూరు మండల కేంద్రం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ప్రజా వైద్యం ప్రజల హక్కు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్‌ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీమంత్రి కాకాణి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో వైద్యం అధోగతి అయినట్లు విమర్శించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో కొంతమంది టిడిపి నాయకులు అతిగా ప్రవర్తిస్తున్నారని అందరికీ బుద్ధి చెబుతూ మడిచిపెడతామని మాజీ మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలిగిస్తున్న వాహనదారులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు ప్రతి శనివారం, పండుగ సందర్భాలలో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు. దేవస్థానంకు విచ్చేయు భక్తులు వాహనాలను కొండపైకి తీసుకువచ్చి రోడ్డుకు అడ్డంగా నిలిపివేయడంతో ఇతర వాహనదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవస్థానం వారు దేవాలయంకు విచ్చే భక్తులకు కొండ క్రింద బాగానే పార్కింగ్ ఏర్పాటు చేయాలని అనుమతి ఉన్న వాహనాలను మాత్రమే కొండపైకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. వయోవృద్ధులు, చిన్నపిల్లలు, వికలాంగులు వంటి వారు స్వామివారిని దర్శించుకునేందుకు కొండపైకి వెళ్లాలంటే ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు.

# కోటంరెడ్డి ఏ కార్యక్రమం చేసిన వినూత్నంగా ఉంటుంది

## ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా చంద్రన్న విద్యుత్ వెలుగులు అనే కార్యక్రమాన్ని చేపట్టిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పెద్ద ఎత్తున అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రతి ఇంటికి వెళ్లి తలుపుతట్టి తెలుసుకుంటున్న నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. చెప్పినమాటకి కట్టుబడి ఉండే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెన్షన్‌ల నగదును పెంచి, ఒకటో తేదీన ప్రతి ఒక్కరికీ అందజేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే.ని తెలియజేశారు. నెల్లూరు జిల్లాలో తెలుగుదేశంపార్టీని మొదటి నుండి అన్ని సందర్భాలలో భుజాన మోసిన వ్యక్తి బీద రవిచంద్ర అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి, జెడ్పి కోఆప్షన్ మెంబర్ అలాబక్షు, ఏఎంసి డైరెక్టర్ కాకుపల్లి శివకుమార్, గ్రామ ఉపసర్పంచ్ సాల్మన్, టిడిపి నాయకులు కోసూరు కేశవులు, ఉప్పాల ఈశ్వరయ్య, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసలురెడ్డి, వేణు, రమణయ్య, రాధయ్య, దయాకర్ రెడ్డి, సూర్యం, అనిల్, రామకృష్ణ, బుజ్జమ్మ, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం




## అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఉపకులపతి నివాళి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములుకి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపకులపతి మాట్లాడుతూ.. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం అహింసా మార్గంలో పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది. ఆయన చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తి కావాలని తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఆంధ్రుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆయన ఆత్మస్ఫూర్తిని స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి దిశగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ఆచార్య సుజా, ఎస్.నాయర్, ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ పి. చెంచురెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయశంకర్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎస్‌బి సాయినాథ్, డాక్టర్ శంకర్, డీన్ సీడీసీ డాక్టర్ ఎం.హుస్సేనయ్య, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీకి ఇక చాన్స్ లేదు

## కాకాణిపై సర్వేపల్లి టీడీపీ నేతల ఘాటైన వ్యాఖ్యలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వైసీపీ ఇక ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని, కాకాణి గోవర్ధన్ రెడ్డి పగటి కలలు కంటున్నారని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. వెంకటాచలం పీఏసీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చవటపాలెం పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు మాట్లాడుతూ.. ఇక జన్మలో వైసీపీ అధికారంలోకి రాదు.. కాకాణి మళ్లీ ఎమ్మెల్యే అవ్వడం అసాధ్యం అని స్పష్టం చేశారు.వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ దెబ్బతిందని, కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ ముందుకు సాగుతోందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల కింద రూ.4 వేల పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ, తల్లికివందనం పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు. యూరియా పంపిణీపై కాకాణి ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ప్రతి రైతుకూ రాజకీయాలకు అతీతంగా యూరియా కార్డులు అందజేశాం. నార్లు వేయకముందే బస్తాలు సిద్ధం చేశాం, అని తెలిపారు. సీఎస్‌ఆర్ నిధులపై కాకాణి విమర్శలను ఖండిస్తూ, ముత్తుకూరులో అదానీ ఫౌండేషన్ సహకారంతో రూ.7.50 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఇళ్ల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని, ఆప్షన్-3 పేరుతో కోట్ల రూపాయలు మింగేశారని ఆరోపించారు. మా ప్రభుత్వం వర్షం వచ్చినా ప్రజల మధ్యే ఉంటుంది. కాకాణి గోవర్ధన్ రెడ్డి పగటి కలలు కంటూ పిట్టలదొర వేషాలు వేయొద్దు. ఇక జన్మలో వైసీపీ అధికారంలోకి రాదు, అని రావూరు రాధాకృష్ణమ నాయుడు హితవు పలికారు. ఈ సమావేశంలో టీడీపీ వెంకటాచలం మండల అధ్యక్షుడు కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, సర్వేపల్లి రిజర్వాయర్ చైర్మన్ చల్లా నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో పాల్గొన్న బ్రహ్మదేవం హై స్కూల్ విద్యార్థులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయిలో టేబుల్ టెన్నిస్ పోటీలు విశాఖపట్నంలోని గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో24-10-2025 నుండి27-10-2025 వరకు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బ్రహ్మ దేవం హైస్కూల్ నుండి కె.శ్రావ్య, పి.ఇంద్రావతి, వి.జాహ్నవి పాల్గొన్నారని బ్రహ్మదేవం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తన్య **మేజర్‌న్యూస్**కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు టేబుల్ టెన్నిస్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించడం జరిగింది.

# ఘాట్రోడ్డు నిర్మాణం చేపట్టాలని ధర్నా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్రోడ్డు నిర్మాణం చేపట్టాలని శనివారం మండలంలోని బండగానిపల్లి సచివాలయం ఎదుట పలు గ్రామాలకు చెందిన ప్రజలు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు ఘాట్రోడ్డు మొత్తం కోతకు గురై మోకాటిలోతు గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొండకింద గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు సరైన రహదారి మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు సత్వరం స్పందించి రహదారులకు మరమ్మత్తులు చేపట్టడంతోపాటు వంతెనలు నిర్మించాలన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాయబ్, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల తేదీలు మార్పు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రెండు అతిథి (గెస్ట్) జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీలున్నాయని, వాటి భర్తీకి నిర్ణయించామని, ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 5వతేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని కాలేజ్ ప్రిన్సిపాల్ కె.వాణిశ్రీ పేర్కొన్నారు. ఒక ఉర్దూ, ఒక ఇంగ్లీష్ లెక్చరర్ పోస్టులు ఖాళీలున్నాయని ఆమె తెలిపారు. ఉర్దూ పోస్టుకు ఉర్దూ ఎంఏ, ఇంగ్లీష్ పోస్టుకు ఇంగ్లీష్ ఎంఏ విద్యార్హతలు కలిగినవారు అర్హులని, అర్హులు ఈనెల 5వ తేదీలోగా తమ దరఖాస్తులను కాలేజీలో ఇవ్వాలని, ఈ నెల 7వ తేదీ ఉదయం 10.30గంటలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామని వాణిశ్రీ పేర్కొన్నారు. ఈ మార్పులను అందరూ గమనించాలని వాణిశ్రీ కోరారు.

## విద్యుత్ వీధిలైట్లు వేస్తున్న పంచాయతీ సిబ్బంది



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో సైదాపురం పంచాయతీ పరిధిలో విద్యుత్తు వీధి లైట్లు వెలగకపోవడంతో గ్రామ ప్రజలు రాత్రులు ఇబ్బంది పడుతున్నారు అన్న విషయం గ్రహించిన పంచాయతీ అధికారి ఇంద్రాణి పంచాయతీ సర్పంచ్ వెందోటి శారద ఉప సర్పంచ్ బోలిగర్ల శివకుమార్ యాదవ్ వీధిలైట్లపై దృష్టి పెట్టి పంచాయతీ సిబ్బంది ద్వారా విద్యుత్ లైట్లు ఎక్కడైతే పనిచేయట్లేదో అక్కడ నూతన విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఉప సర్పంచ్ బులిగర్ల శివకుమార్ యాదవ్ తెలిపారు.

## కాకాణి బెదిరింపులకు భయపడేది లేదు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం సర్పంచ్ రాజేశ్వరి తొలగింపుపై స్పందించిన టీడీపీ నేత సండి రమేష్, అవినీతి నిరూపితమైంది కాబట్టే తొలగించారు. కక్షసాధింపులు లేవని తెలిపారు. అధికారుల విచారణలో తప్పులు తేలడంతోనే చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపణలను ఖండిస్తూ, గట్టిగా అరిస్తే అబద్ధాలు నిజమవ్వవు అని, కాకాణి నాలుకపైనే అబద్ధాలు ఉంటాయి, అని రమేష్ అన్నారు. సర్పంచ్ భర్త ఖాతాలో రూ.81లక్షలు జమ అయిన విషయం జగమెరిగిన సత్యమని చెప్పారు. వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, కక్షసాధింపులను గుర్తు చేశారు. కాకాణి బెదిరింపులకు భయపడే వాళ్లము కాదు, ఇక ఆయన గెలవడు, అని సండి రమేష్ హెచ్చరించారు.